

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 13-02-2025 | సంపుటి - 21 సంచిక -296 రూ : 4 పేజీలు: 8





## స్కూల్ ఫీజుల...
# నియంత్రణకు చట్టం!

- విద్యా కమిషన్ ముసాయిదా బిల్లుపై సమీక్షిస్తున్న విద్యాశాఖ
- మంత్రివర్గ ఉపసంఘంలో చర్చ అనంతరమే తుది నిర్ణయం

హైదరాబాద్: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం తేనుంది. సంబంధిత బిల్లును వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెడుతుందా? మరికొంత సమయం పడుతుందా? అన్న దానిపై మాత్రం స్పష్టత రావాల్సి ఉంది. రుసుముల నియంత్రణపై అధ్యయనం చేసిన తెలంగాణ విద్యా కమిషన్... ''తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు 2025'' పేరిట జనవరి 24న ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. అందులోని అంశాలను ప్రస్తుతం పాఠశాల విద్యాశాఖ అధికారులు సమీక్షిస్తున్నారు. కొన్ని మార్పులు, చేర్పులతో త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. ''విద్యారంగ సమస్యలపై 2024 జులైలో ప్రభుత్వం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఎలాంటి కీలక నిర్ణయమైనా అందులో చర్చించిన తర్వాతే తీసుకుంటారు. ఫీజుల నియంత్రణపైనా కమిటీ చర్చిస్తుంది'' అని పాఠశాల విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు. మధ్యప్రదేశ్, గుజరాత్‌లలో అక్కడి ప్రభుత్వాలు 2017లో తెచ్చిన ఫీజుల నియంత్రణ చట్టాలను, గత జీవోలు, కోర్టు కేసులు తదితర అంశాలను విద్యాశాఖ సీనియర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. 1994 జనవరి 1న జారీ చేసిన జీవో 1లో ఒక్కో విద్యార్థికి ఎంత విస్తీర్ణం (చదరపు

తరువాయి 2లో

## 'స్థానిక' ఎన్నికలు
# ఇప్పట్లో లేనట్లే..!

- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే నిర్వహించే అవకాశం

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. అలాగే కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరోసారి అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ఎన్నికలు ఇప్పుడిప్పుడే జరిగే అవకాశం లేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. రిజర్వేషన్ల బిల్లు శాసనసభ ఆమోదం పొందాక స్థానిక ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపాయి. ప్రభుత్వం 6 నెలలుగా ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు చేపట్టింది. రాష్ట్రంలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించింది. వాటి వివరాలు వెల్లడయ్యాయి. బీసీ డెడికేటెడ్ కమిషన్ సైతం తమ నివేదికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి అప్పగించింది. దాని ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వాల్సి ఉంది.

తరువాయి 2లో



# పేదల గూడుకు అండ

- ఎస్సీ, చేనేతలకు రూ. 50 వేల చొప్పున మంజూరుకు నిర్ణయం
- 4 లక్షల మందికి లబ్ధి
- తాజా నిర్ణయంతో ప్రభుత్వంపై రూ. 2,402 కోట్లు అదనపు భారం

2లో





2లో

అయోధ్య రామమందిర ప్రధాన పూజారి సత్యేంద్రదాస్ కన్నుమూత

## ఉచితాలిస్తే ప్రజలు పనిచేయడానికి ఇష్టపడట్లేదు

- అవి ఇచ్చి పరాన్నజీవుల్ని సృష్టిస్తున్నామా?
- వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురాలేమా?
- తాయిలాలపై సుప్రీంకోర్టు

2లో



## ఎల్.ఆర్.ఎస్.కు
# వన్‌టైమ్ సెటిల్‌మెంట్!



- 25 శాతం రాయితీ
- త్వరలో రానున్న ఉత్తర్వులు

హైదరాబాద్: అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.(లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్)ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రిజిస్ట్రార్లు, మున్సిపల్ అధికారులు కుమ్మక్కై, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సంబంధించిన స్థలాలకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తుండటాన్ని లోతుగా అధ్యయనం చేయించిన ప్రభుత్వం... మొత్తం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒకేసారి పరిష్కరించడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్)ను అమలు చేయాలని

తరువాయి 2లో

## బీసీ రిజర్వేషన్లకు..
# చట్టబద్ధత కల్పిస్తాం

- 42 శాతం కోసం శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు
- కేంద్రానికి నివేదన
- కులగణనలో పాల్గొనని వారికి మరో అవకాశం
- ఈ నెల 16 నుంచి 28 వరకు నమోదు
- విలేకరులతో ఉపముఖ్యమంత్రి భట్టి
- అంతకుముందు సీఎం రేవంత్ నేతృత్వంలో సమీక్ష

హైదరాబాద్: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ''విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మార్చి మొదటి

తరువాయి 2లో



## భక్తుల మనోభావాలే
# మాకు ముఖ్యం




- తిరుమల కల్తీ నెయ్యి ఘటన పునరావృతం కాకూడదు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- దక్షిణ భారతంలోని ఆలయాల యాత్రకు పవన్ శ్రీకారం

అమరావతి: 'తిరుమల వేంకటేశ్వరస్వామికి దేశవ్యాప్తంగా కోట్ల మంది భక్తులు ఉన్నారు. వారి మనోభావాలు గాయపడకూడదన్నదే నా అభిమతం. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదన్నదే నా బలమైన ఆకాంక్ష' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి

తరువాయి 2లో

# 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే!

(మొదటిపేజీ తరువాయి)

* **42 శాతం బీసీ రిజర్వేషన్లకు కార్యాచరణ కోసం...**

సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం పోలీసు కమాండ్ కంట్రోలు సెంటర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లపై సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన... మంత్రులు, అధికారులతో బీసీ రిజర్వేషన్ల అమలు, బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్లు 50 శాతం వరకే ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు పోనూ మిగిలినవి బీసీలకు రిజర్వ్ చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. అయితే కులగణన జరిగి బీసీల శాతం తేలడం, కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ బీసీల సదస్సులో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో దానికి తగ్గట్లుగా కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రితో పాటు ఎక్కువ మంది అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. దాంతో 42 శాతం రిజర్వేషన్లకు శాసనసభ తీర్మానం చేసి కేంద్రానికి పంపి అమలుకు ఒత్తిడి చేయాలని నిర్ణయించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సుల్తానియా తదితరులు ఇందులో పాల్గొన్నారు.

# స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం!

(మొదటిపేజీ తరువాయి)

అడుగులు) ఉండాలో నిర్ణయించారు. విదేశాల్లో వర్సిటీలు సైతం కొద్దిపాటి స్థలంలోనే ఉంటున్నాయి. కాకుంటే బహుళ అంతస్తుల భవనాల్లో నిర్వహిస్తుంటారు. అందువల్ల వివిధ సౌకర్యాలు, పాటించే నాణ్యతా ప్రమాణాలు తదితరాలను చూసి రుసుములను నిర్ణయిస్తారని, పాఠశాలకున్న స్థల విస్తీర్ణాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోరని అధికారులు చెబుతున్నారు. కొన్ని మార్పులతో ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. గతంలో రుసుముల నియంత్రణపై జీవో జారీ చేసినా... న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోయిందని, అందువల్ల నియంత్రణకు చట్టం చేయాల్సి ఉందని విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. చట్టం చేయాలంటే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఎప్పుడు ప్రవేశపెడతారన్న దానిపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించిన అనంతరం స్పష్టత రావొచ్చని చెబుతున్నారు.

* **ఇవీ కమిషన్ అధికారాలు...**

కమిషన్‌కు... విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఫీజుల నియంత్రణ, ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంపొందించడం, పాఠశాలల పర్యవేక్షణ, తనిఖీలు, ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయడం లాంటి అధికారాలు ఉంటాయి. కమిషన్ ఛైర్మన్‌గా హైకోర్టు/సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లేదా విశ్రాంత ఐఏఎస్ అధికారి వ్యవహరిస్తారు. జిల్లాల వారీగా కలెక్టర్ల అధ్యక్షతన... జిల్లా రుసుముల నియంత్రణ కమిటీ (డీఎఫ్‌ఆర్‌సీ)లను ఏర్పాటు చేస్తారు. వారే ఫీజులను నిర్ణయిస్తారు. ప్రతి సంవత్సరం వినియోగదారుల ధరల సూచిక (సీపీఐ) ఆధారంగా ఫీజులను పెంచుకునేలా తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి ముసాయిదా బిల్లులో సిఫారసు చేసింది.

# పేదల గూడుకు అండ

అమరావతి: వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్తంగా మార్చిన పేదల ఇళ్ల నిర్మాణాన్ని గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా పేదల గూడుకు భరోసానిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేశారు. కాలనీల్లో ఎక్కడికక్కడ అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు ఆదివాసీ గిరిజనులకు రూ.లక్ష, ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ.50 వేలు, చేనేతలకు రూ.50 వేల చొప్పున అదనపు సాయాన్ని అందిస్తామని మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ప్రకటించారు. ఈ నిర్ణయంతో దాదాపు 4.05 లక్షలమందికి లబ్ధి చేకూరనుంది. వీరికి సాయం అందించేందుకు ప్రభుత్వం రూ.2,402 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దీనికి ఆర్థికశాఖ బుధవారం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వంలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలతోపాటు మార్చి నుంచి పీఎంఏవై 2.0 కింద కూటమి ప్రభుత్వం చేపట్టబోయే ఇళ్ల నిర్మాణాలను ఈ అదనపు సాయం వర్తిస్తుంది. 201924 మధ్య జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వం 18.64 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. దాదాపు 12.88 లక్షల ఇళ్లను పూర్తి చేయకుండానే వదిలేసింది. 7.35 లక్షల గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 5.53 లక్షలమంది పునాది కూడా తీయలేదు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వమిస్తున్న రూ.1.50 లక్షలు (ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు)కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీ, చేనేతలకు అదనంగా చెల్లించాలని పలుమార్లు ఆయా వర్గాలు విన్నవించినా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారికి అదనపు సాయాన్ని ప్రకటించింది.

**2.83 లక్షల మంది ఎస్సీలే..**

వివిధ దశల్లో ఉన్న 7.35 లక్షల ఇళ్ల నిర్మాణాల్లో 4.05 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, చేనేతలున్నట్లు అధికారులు గుర్తించారు. ఎస్సీలు 2.83 లక్షల మంది ఉన్నారు. వీరికిగాను రూ.50 వేల చొప్పున చెల్లించేందుకు రూ.1,418 కోట్లు వ్యయం కానుంది. ఆ తర్వాత ఎస్టీలు 76,750 మంది ఉన్నట్లు లెక్క తేలింది. వీరికి రూ.75 వేల చొప్పున చెల్లించేందుకు రూ.575 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు గుర్తించారు. అలాగే ఆదివాసీ గిరిజనులు 36,620 మందికి రూ.లక్ష చొప్పున చెల్లింపునకు రూ.366 కోట్లు వ్యయమవుతుంది. తమ ఇంటి నిర్మాణంలో మగ్గం ఏర్పాటుకు అదనంగా మరో గది నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలనే చేనేత వర్గాల విజ్ఞప్తి మేరకు వారికి అదనంగా రూ.50 వేల చొప్పున సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాల్లో 8,494 మంది నేతకారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి రూ.50 వేల చొప్పున ఆర్థికసాయం అందించేందుకు రూ. 42.47 కోట్లు వ్యయం కానుంది. ఇప్పటికీ ఇళ్ల నిర్మాణం చేపట్టని 5.53 లక్షల మంది ముందుకు వస్తే వారికి కూడా ఈ అదనపు సాయాన్ని వర్తింపచేయనున్నారు.

**ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణానికి లేనట్లే..**

ప్రభుత్వం ప్రకటించిన అదనపు సాయం ఆప్షన్3 ఇళ్లకు వర్తింపజేయకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. వైకాపా ప్రభుత్వంలో ఈ ఇళ్ల నిర్మాణానికి గుత్తేదారులతో ఒప్పందం చేసుకున్నారు. అప్పట్లో కుదిరిన ఒప్పందం ప్రకారం రూ.1.80 లక్షల వ్యయంతో గుత్తేదారులు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందే. ఇలా గుత్తేదారులు నిర్మించాల్సిన గృహాలు ఇంకా 2 లక్షల వరకు ఉన్నాయి. ఇందులో ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, చేనేత వర్గాలకు చెందిన వారు 60 వేలమంది వరకు ఉంటారని ప్రాథమిక అంచనా. వారికి అదనపు సాయం అందజేసినా.. అది గుత్తేదారులకే వెళ్తుంది కనుక ఆప్షన్3 ఇళ్లను తాజా సాయం నుంచి మినహాయించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన అదనపు సాయాన్ని నాలుగు విడతల్లో మంజూరు చేస్తారు. ఇప్పటికే వివిధ స్థాయిలో ఇళ్ల నిర్మాణం పూర్తయిన వాటికి కూడా ఇదేతీరులో అందజేస్తారు.

# ఉచితాలిస్తే ప్రజలు పనిచేయడానికి ఇష్టపడట్లేదు

దిల్లీ: ఎన్నికల ముందు రాజకీయపార్టీలు ప్రకటిస్తున్న ఉచితాల వల్ల ప్రజలు పనిచేయడానికి ఇష్టపడడం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వారిని పరాన్నజీవులు (పారాసైట్స్) గా మారుస్తున్నామా అని సందేహం వెలిబుచ్చింది. ప్రజల్ని సమాజ ప్రధాన జీవన స్రవంతిలోకి తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడేలా చేసేబదులు ఇతరులపై ఆధారపడే ఒక వర్గాన్ని సృష్టిస్తున్నామా అని ప్రశ్నించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులు తలదాచుకునే ఏర్పాట్లు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌ల ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఉచిత పథకాలపై పలు వ్యాఖ్యలు చేసింది. "ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ప్రకటిస్తున్న పలు పథకాల వల్ల ప్రజలు పని చేయడానికి ఇష్టపడకపోవడం దురదృష్టకరం. నిరాశ్రయులకు గూడు లేదనే మీ ఆందోళన మంచిదే. ఎలాంటి పని చేయకుండానే ప్రజలకు ఉచితంగా రేషన్, నగదు వస్తోంది" అని పేర్కొంది.

**కూలీలే దొరకడం లేదు**

పని దొరికితే చేయడానికి ఇష్టపడనివారు ఎవరూ ఉండరని కక్షిదారుల తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ చెప్పారు. "..మీరు నాణేనికి ఒకవైపే చూస్తున్నట్లుంది. నేనొక రైతు కుటుంబం నుంచి వచ్చాను. మహారాష్ట్రలో ఉచితాలు ఇస్తుండటం వల్ల రైతులకు కూలీలు దొరకడం లేదు. అయితే దీనిపై మేం చర్చించదలచుకోలేదు" అని జస్టిస్ గవాయ్ చెప్పారు. ప్రభుత్వాలు ధనవంతులనే పట్టించుకుంటాయని, పేదల్ని మాత్రం కాదని మరో న్యాయవాది చేసిన వ్యాఖ్యను న్యాయమూర్తులు తప్పుబట్టారు. ప్రభుత్వంపై అలాంటి రాజకీయ ఉపన్యాసాలు చేసేందుకు రాంలీలా మైదానంలా కోర్టును ఉపయోగించుకోవద్దని హితవు పలికారు. పేదల కోసం ప్రభుత్వాలు అసలేమీ చేయడం లేదన్నట్లు మాట్లాడొద్దని సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని ఖరారుచేసే ప్రక్రియలో కేంద్రం ఉందని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి తెలిపారు. దీనిలో నిరాశ్రయులకు వసతి సహా పలు అంశాలు ఉంటాయని చెప్పారు. ఆ కార్యక్రమం ఎంత కాలవ్యవధిలో అమలవుతుంది, ఏయే అంశాలుంటాయో తెలపాలని ధర్మాసనం సూచించి, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. దిల్లీ హైకోర్టులో ఇదే అంశంపై మరో పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్నందువల్ల ఆ కేసులోనే కక్షిదారుగా చేరాలని హైకోర్టు సూచించింది.

# అయోధ్య రామమందిర ప్రధాన పూజారి సత్యేంద్రదాస్ కన్నుమూత

లఖ్‌నవూ: అయోధ్య రామజన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్రదాస్ (85) కన్నుమూశారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఇటీవల సంజయ్‌గాంధీ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేరిన ఆయన బుధవారం ఉదయం 8 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. పార్థివ దేహాన్ని ఆయన శిష్యులు ఆసుపత్రి నుంచి అయోధ్యకు తరలించారు. సరయూ నది తీరాన గురువారం అంత్యక్రియలు జరగనున్నాయి. సత్యేంద్ర దాస్ మరణవార్తతో అయోధ్య శోకసంద్రంలో మునిగిపోయింది. దాస్.. రాముడి సేవకే తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొంటూ ప్రధానమంత్రి మోదీ సంతాపం ప్రకటించారు. దేశ ఆధ్యాత్మిక, సామాజిక జీవితానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా దాస్ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. 20 ఏళ్ల వయసులో సన్యాసం స్వీకరించిన దాస్.. బాబ్రీమసీదు కూల్చివేత (1992, డిసెంబరు 6) సమయంలో తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. ఈ విషయాన్ని ఆయన గతంలో తెలిపారు. ఆలయ ప్రధాన పూజారిగా నియమించినపుడు దాస్ కేవలం రూ.100 మాత్రమే పారితోషికంగా తీసుకొనేవారని రామమందిర ట్రస్టు అధ్యక్షుడు చంపత్‌రాయ్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

వారంలో మంత్రిమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేస్తాం. దానిపై శాసనసభ బడ్జెట్ సమావేశాలలో బిల్లును ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. అన్ని పార్టీల మద్దతుతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో ఆమోదింపజేస్తాం" అని అన్నారు. బుధవారం కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కులగణనపై జరిగిన సమీక్ష అనంతరం ఆయన సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాలు పాల్గొన్నారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు...**

"రాష్ట్రంలో బీసీలకు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో 42% రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రలను భగ్నం చేస్తాం. వారి జనాభా 56 శాతం పైగా ఉన్నట్లు తాజా కులగణన సర్వేలో తేలింది. దానికి అనుగుణంగా ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్లను వారికి ఇవ్వాలని ఇప్పుడు నిర్ణయం తీసుకున్నాం.

**దిల్లీకి ప్రతినిధి బృందం**

శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో కూడా ప్రవేశపెట్టేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తాం. కలిసి వచ్చే రాజకీయ పార్టీల వారితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం దిల్లీకి వెళుతుంది. ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలుస్తాం, విజ్ఞప్తి చేస్తాం. పార్లమెంటులో ఈ బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగడతాం. రాజకీయ శక్తులను ఏకం చేస్తాం. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకురావడం మా లక్ష్యం. పార్లమెంటులో బిల్లు ఆమోదం కోసం మద్దతు కూడగట్టడానికి రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి.. అన్ని పార్టీల వారు, సామాజికవేత్తలు, ప్రజా సంఘాల వారు, మేధావులు కలిసి రావాలి" అని భట్టి కోరారు.

**టోల్‌ఫ్రీ, ఆన్‌లైన్, స్వయంగా వివరాలు సమర్పించేందుకు అవకాశం**

కులగణనలో పాల్గొనని వారి కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వే నిర్వహిస్తామని భట్టి చెప్పారు. "రాష్ట్రంలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగింది. సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదు. కొందరు ఉద్దేశపూర్వకంగా లెక్కలు ఇవ్వడానికి ముందుకు రాలేదు. మరికొందరు తాళాలు వేసుకున్నారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటి వారు ఉద్దేశపూర్వకంగా సర్వేకు సహకరించలేదు. రాష్ట్రంలో కుల గణన విజయవంతం అయితే దేశమంతటా చేయాల్సి వస్తుందని అనుకునేవారు రీ సర్వే కోసం డిమాండ్ చేస్తున్నారు. వారందరి కోసం మరోసారి అవకాశం ఇస్తున్నాం. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాలు నమోదు చేసుకోవాలి. మండల కార్యాలయాల్లో ప్రజా పాలన అధికారులు అందుబాటులో ఉంటారు. అక్కడ వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆన్ లైన్ ద్వారా కూడా కుటుంబ వివరాలు నమోదు చేసుకోవచ్చు. టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరితే అధికారులు ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి అన్ని వివరాలు సేకరిస్తారు" అని భట్టి తెలిపారు.

**ఆర్థిక భారాన్ని భరిస్తాం...**

మళ్లీ సర్వేకు అవకాశం ఇవ్వడం, శాసనసభలో బిల్లు వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమై.. కేంద్ర నిధులు మరిన్ని రోజులు ఆగిపోయే ప్రమాదం ఉంది కదా అని విలేకరులు భట్టిని ప్రశ్నించగా... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఆర్థికభారాన్ని భరించేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని అన్నారు.

**స్వాగతిస్తున్నాం: జాజుల**

సమగ్ర కుల సర్వేలో ఇప్పటివరకు పాల్గొనని ప్రజలకు మరోసారి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్వాగతించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బుధవారం ఆయనొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# భక్తుల మనోభావాలే మాకు ముఖ్యం

(మొదటిపేజీ తరువాయి)

పవన్‌కల్యాణ్ అన్నారు. దక్షిణ భారతంలోని ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్‌కల్యాణ్.. కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీఅగస్త్య మహర్షి ఆలయం, ఆశ్రమాన్ని బుధవారం సందర్శించారు. పవన్‌కల్యాణ్‌కు ఆలయ పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ఆకృతిని, కట్టడాలను ఆయన ఆసక్తిగా పరీక్షించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. 'నెయ్యి కల్తీ వ్యవహారంలో పాత్రధారులను అరెస్టు చేయడం దర్యాప్తులో భాగం. ఇది సంతోషదాయకం.

భవిష్యత్తులో తితిదే ప్రసాదం విషయంలో, ఇతర వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి' అని సూచించారు. 'దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన నా వ్యక్తిగత అంశం. దీనికి, రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నరేళ్ల కిందట చెల్లించుకోవాల్సిన మొక్కుల నిమిత్తం ఆరోగ్యం సహకరించకున్నా వచ్చా. కేరళతోపాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నా' అని వెల్లడించారు. అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరామని వివరించారు.

* **ఆయుర్వేద చికిత్సపై పవన్ వాకబు**

ప్రత్యేక పూజల అనంతరం అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే మూలికలు, మొక్కల గురించి ఆశ్రమ వైద్యులు విష్ణుయోగి, మణియోగి పవన్‌కల్యాణ్‌కు వివరించారు. అగస్త్య మహర్షి పురాణాలు, వేదాల్లో చెప్పినట్లు మర్మ చికిత్సకు మూలికలు ఎలా ఉపయోగపడతాయో తెలుసుకున్నారు. కలరిపయట్టు యుద్ధకళ, ఆశ్రమం ఆవరణలోని శివలింగం గొప్పదనాన్ని తెలుసుకున్నారు. లింగశక్తి, శ్రీశక్తి గురించి వివరించే చిత్రాలను చూశారు. సుదీర్ఘంగా తనను బాధ పెడుతున్న స్పాండిలైటిస్ సమస్యకు ఆయుర్వేదంలో అవలంబించే చికిత్స విధానాలను పవన్‌కల్యాణ్ తెలుసుకున్నారు. దర్శనం అనంతరం ఆశ్రమంలోని ప్రత్యేక చికిత్సాలయాన్ని సందర్శించారు. పవన్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారుశాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈ విషయం వెల్లడించింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా



# యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

* వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..




వరంగల్, ప్రజాస్ఫూర్తి : యువత సరదాగా డ్రగ్స్ అలవాటు చేసుకొని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోచం మైదాన్ చౌరస్తా నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ లతో కలిసి జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి బానిసలై యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సరదాగా కిక్ కోసమో, థ్రిల్ కోసమో మొదలయ్యే మత్తు మందుల అలవాట్లు యువత పాలిట శాపాలుగా మారుతున్నాయన్నారు. డ్రగ్స్ విషవలయంలో చిక్కుకుంటున్న యువత భవిష్యత్ సర్వనాశనం అవుతోందన్నారు. డ్రగ్స్ వ్యసనాలను వదులుకోలేని కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని బయట పడేసేందుకు సామాజిక సంస్థలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా తమ వంతు బాధ్యతగా జర్నలిస్ట్ ల పక్షాన టీఎస్ జెయు చేస్తున్న కృషిని కొనియాడారు. వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి యువత భవితవ్యాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి వారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి మన రాష్ట్రంతో పాటు ప్రపంచాన్ని గడగడలాడిస్తోందని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడి ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ నిర్మూలన కోసం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటి మందిని చైతన్యవంతం చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వరంగల్ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులుగా కేవలం వార్తలు రాసేందుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వానికి మద్దతుగా డ్రగ్స్ వినియోగంపై టిఎస్ జెయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ సంస్థల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి అతిథులను స్వాగతించి శాలువా మెమెంటోతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు వరంగల్ ఏసిపి మందిరం నాయక్, ఎమ్మార్వో ఎండి ఇక్బాల్ కెఎంసి ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డి, సిఐలు గోపి, వెంకటరత్నం, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, నార్కోటిక్ సీఐ రవీందర్ , డిపిఆర్ఓ అయ్యూబ్ అలి, జూడ అసోసియేషన్ బాధ్యులు శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎన్సిసి, టీఎన్జీవోస్ మరియు యువజన సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాజు వర్ధన్, రంజిత్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జనగామ జిల్లా అధ్యక్షులు నరేందర్, సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల టిఎస్ జేయు యూనియన్ బాధ్యులు ముత్యం ముఖేష్ గౌడ్, మహమ్మద్ రియాజ్ , జి ఆంజనేయులు, మెరుగు విష్ణుమోహన్ పాల్గొన్నారు. నాగపురి నాగరాజు, రావుల నరేష్, వరంగల్ జిల్లా కమిటీ బాధ్యులు కందికొండ మోహన్ ఆవునూరి కుమారస్వామి లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, నీరుటి శ్రీహరి, కొడగాని మోహన్ రావు, అడప అశోక్ అవినాష్, భాగ్య రాజు, సురేష్, కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డంపు యార్డు తరలించే వరకు ఉద్యమిస్తాం: గోదావరి అంజిరెడ్డి



జిన్నారం (గుమ్మడిదల), ప్రజాస్ఫూర్తి 12: గుమ్మడిదల మండలంలో నల్లవల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గుమ్మడిదల మండలం డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు బిజెపి సంగారెడ్డి జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. దంపుయార్డు తరలించే వరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆమె తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య తీర్చకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర, ఢిల్లీ వరకైనా వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్, జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, జిల్లా కిసాన్ మోచా ఉపాధ్యక్షులు శ్యామల అంజిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పటాన్ చెరువు కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రాఘవరెడ్డి గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి, బుచ్చగారి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేబీపీ జిల్లా అధ్యక్షులుగా గంధం మల్లికార్జున రావు నియామకం

* రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జైభీమ్ రావు భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాలు మేరకు కొత్తగూడెం పట్టణం గాజుల రాజం భస్తీ కి చెందిన గంధం మల్లికార్జున రావును ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా పూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం కోసం, తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు మాట్లాడుతూ త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి జిల్లా కమిటీ నిర్మాణం చేసి తద్వారా పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేస్తానని, పార్టీ బలోపేతం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు, సమతా సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. భీమ్ రావు అంబేద్కర్ ఆలోచన విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. గంధం మల్లికార్జున రావు నియామకం పట్ల నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, హరికృష్ణ, పూణెం మురళి తదితరులు అభినందనలు తెలిపారు.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం మొర్రాపూర్ గ్రామానికి చెందిన భూక్య రాజమణి, జెల్ల చంద్రయ్య అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్యంకు అయిన ఖర్చులకు సహాయం అందించాలని సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, భూక్యా రాజమణికి రూ. 48 వేలు, జెల్ల చంద్రయ్యకు 24వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. బుధవారం వారికి కాంగ్రెస్ నాయకులు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజమణి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాదావత్ గోవర్ధన్ నాయక్, నరసింహ, భూక్య బాబు, మహేష్, గ్రామస్తులున్నారు.



## ఘనంగా మినీ యాదాద్రి చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండలం చల్లూరు గ్రామ శివారులోని యాదాద్రి చల్లూరు మినీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు చల్లూరు సమీప ఇబ్రహీంపురం, గౌరాయపల్లి, కాల్వపల్లి, రఘునాథపురం, దత్తాయపల్లి గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం స్థానిక శివాలయం వద్ద బోనాలకు ప్రత్యేక పూజలు చేసి పసుపు కుంకుమతో ఊరేగింపుగా శివసత్తుల శిగాలతో డప్పు చప్పుల మధ్య సమ్మక్క సారలమ్మ గద్దె వద్దకు బయలుదేరారు. బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. గద్దెలను శుద్ధిచేసి పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించగా పూజారులు ఉచింతల భూపాల్, ఉచింతల ఉపేందర్ లు అమ్మవార్లకు పూజలు చేశారు. భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకోసారి వచ్చే సమ్మక్క సారలమ్మ జాతర మధ్యలో మినీ జాతరను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాలుగు రోజుల ఘట్టం బుధవారంతో మొదలైందని వివరించారు. గురువారం మొక్కులు ప్రత్యేక పూజలు నిలువెత్తు బంగారం సమర్పణ అమ్మవార్లకు భక్తులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అధిక సంఖ్యలో చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తాగునీటి వసతి, పార్కింగ్ ఏర్పాటు గుడారాలు ఇతర వసతులు కల్పించినట్లు వివరించారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బుధవారం సార్లమ్మ పండుగ గురువారం సమ్మక్క పండుగ శుక్రవారం మొక్కులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు, భీమగాని బాలనరసయ్య, గణపురం శ్రీకాంత్, బింగి కరుణాకర్, మునిగడప కనకయ్య, బడే ఎల్లయ్య, గణపురం మార్కండేయులు, గునుగుల గోవర్ధన్, దిడిగ రమేష్, మాటూరి శ్రీనివాసులు, ఆర్కాల జనార్ధన్ రెడ్డి, ఆర్కాల తిరుపతిరెడ్డి ఇతర నిర్వాహకులు భక్తులు చల్లూరు గ్రామ ప్రజలు ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మక సారక్క గద్దల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## బిసిల గొంతు కోసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ సర్కార్

* కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: రేవంత్ రెడ్డి సర్కారు సమగ్ర కుటుంబ సర్వే పేర కులగణన చేపట్టి బిసిల సంఖ్యను దాదాపు 40 లక్షల వరకు తక్కువ చేసి చూపిస్తూ గొంతుకోసే ప్రయత్నం చేస్తుందని కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి మండిపడ్డారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ లెక్కలతో రాజకీయ, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో బిసిలను అణగదొక్కే కుట్రలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కులగలను జరిపినట్టు కనబడుతుందని ఆరోపించారు. 2014లో కెసిఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి అందులో బిసిలు 1,85,61,856 చూపిస్తే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1,64,09,179 చూపిస్తూ 21,52,677 మంది బిసిలను తక్కువ చూపి పరోక్షంగా బిసిలకు చేతిలో బెల్లంపెట్టి గొంతు కోసి చంపినంత పని చేస్తుందని అన్నారు. మళ్ళీ ఈ పది సంవత్సరాల నుండి పుట్టిన బిసి జనాభాను ఇంకా చూపించలేదని, ఈరోజు బిసి సంఘాల అంచనా ప్రకారం దాదాపు 40 లక్షల బిసి జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేలో తక్కువ చూపించినట్టుగా చెబుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మళ్ళీ సర్వే చేపట్టి నూతన గణంకాలను చూపించాలని డిమాండ్ చేశారు. రీసర్వే చేయని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక బిసి బిడ్డ కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని అన్నారు. బడుగు, బలహీన వర్గాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చెందిన మేధావులు, విద్యావంతులు, నిరుద్యోగులు ఈ కులగణనలో జరుగుతున్న అన్యాయంపై ప్రజలకు అవగాహనను, చైతన్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల యాదగిరి, ఎండి. జహంగీర్, అవురం శరత్, సురోజుల నరేంద్ర చారి, వంగూరి దిలీప్, పిట్ల వినోద్, సిలివేరి సన్నీ, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం

* ధర్మమే శ్రీరామ రక్ష: బ్రహ్మం గురూజీ
* హిందూ ఐక్యతతో ముందుకు సాగాలి



జిన్నారం, ప్రజస్ఫూర్తి 12: మండల కేంద్రమైన జిన్నారంలో హిందూ సమ్మేళనం ఘనంగా సాగింది. మండల హిందూ జాగృతి సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వక్తగా బ్రహం గురూజీ పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మమే మన దేశానికి శ్రీరామ రక్ష అని అన్నారు. వేదాల, ఉపనిషత్తులే నేటి సైన్స్ కి ఆధారాలని అన్నారు. అంతే కాకుండా హిందూ ధర్మ పరి రక్షణకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ హిందువులను చైతన్య పరచడానికే సంస్థ పనిచేస్తుందన్నారు. లవ్ జిహాద్, హిందువులపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో హిందూ జాగృతి జిల్లా నాయకుడు రవికుమార్, జాగృతి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ తో పాటు జిన్నారం, మండల గ్రామాల హిందూ బంధువులు పాల్గొన్నారు.

## నల్తూర్ లో ఘనంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర



జిన్నారం, ప్రజాస్ఫూర్ధి 12: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు జాతరలు ప్రతీకగా నిలుస్తున్నాయని పటాన్చెరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. జిన్నారం మండల పరిధిలోని నల్తూరు లో జరుగుతున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బి ఆర్ స్ పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట నాయకులు ఆధార్ష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్మ గౌడ్, పృథ్వి రాజ్ , తాజా మాజీ సర్పంచ్ లు శివ రాజ్ , ఆంజనేయులు, కృష్ణ, నరేందర్, కదీర్, ప్రభాకర్ రెడ్డి, భార్గవ్, మంద రమేష్, పెంటేష్, పరమేష్ రెడ్డి, చెక్క కృష్ణ, శాంతవర్మ రెడ్డి, రామకృష్ణ, భవాని రమేష్, శ్రీకాంత్ గౌడ్, సింహ రెడ్డి డైరెక్టర్ మోహన్, నల్తూరు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు..

- గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు
* ఉత్సాహంగా సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రెషర్స్ డే వేడుక






కూకట్ పల్లి , (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ బొట్టుముక్కల పెద్ద భాస్కరరావు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని అశోక గార్డెన్ లో సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమం ఉత్సవంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందు దిశగా కృషి చేయాలని, లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు. అంతకుముందు ప్రెషర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ మోడరన్ దుస్తుల్లో హాజరయ్యారు. పలువురు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ జ్యుడిషియల్ కోర్ట్ తిరుమల రావు, కళాశాల ఉపాధ్యక్షులు డైరెక్టర్స్ ఈ మధు సూదన్ రావు, అరవిందు రావు కళాశాల ప్రిన్సిపల్స్ ఏ. పద్మప్రియ, ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి జీవిత ఖైదీ

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నింధితుడికి జీవిత ఖైదీ శిక్ష విధించారు.వివరాల ప్రకారం .... జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ బండ సిక్ బస్తీలో సర్దార్ చంకోతి అలియాస్ కరణ్ సింగ్ ఒక హత్య కేసులో నిందితుడు.అయితే ఆ హత్య కేసుల్లో నిందితుని 2023 జనవరిలో మాదాపూర్ ఎస్ఓటికి కానిస్టేబుల్ రాజు నాయక్, విజయ్ లు విచారణ చేపట్టారు. దీంతో కరణ్ సింగ్ తన వద్ద ఉన్న తల్వార్ తో విధుల్లో ఉన్న పోలీసులపై దాడి కి పాల్పడ్డాడు. దీంతో కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు సాగించారు. మంగళవారం 9వ అదనపు స్టేషన్స్ కోర్టు న్యాయమూర్తి హరీష్ కరణ్ సింగ్ కు జీవిత ఖైది తో పాటు రూ.35 వేల జరిమానా విధించారు. నిందితునికి శిక్షపడేలా కృషిచేసిన అప్పటి బాలనగర్ ఎసిపి గంగారం, జగద్గిరిగుట్ట సిఐ నరసింహ, ఎస్సై సత్యం, ఏసిపి రైటర్ శివ, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసు ఉన్నత అధికారులకు అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పాత వేతనాలు చెల్లించాలి..

* రాష్ట్ర పంచాయితీ రాజ్ కమిషనర్ నీ కలిసిన సీఐటీయూ ప్రతినిధి బృందం...



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: లక్ష్మీదేవి పల్లి మండలంలో గత పది రోజులు సమ్మె చేసిన ఆరు పంచాయితీ కార్మికుల జీతాలు చెల్లించే విషయంలో మొన్న జరిగిన కలక్టరేట్ ధర్నా అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రాష్ట్ర కమిషనర్ కి రాతపూర్వకంగా జీతాల విషయంలో తెలియజేస్తున్నామని చెప్పిన వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బృందం హైదరాబాదులో ఉన్న రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ని సీఐటీయూ ప్రతినిధి బృందం కలిసి పాత వేతనాలు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ని కలిసిన అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి 11 వ తారీకు వరకు పాత జీతాలు చెల్లించాలని కోరుతూ ఆరు గ్రామపంచాయతీలో కార్మికులు సమ్మె చేయడం జరిగిందని.. అట్టి జీతాల సమస్య పరిష్కరించాలని స్థానిక పంచాయతీ అధికారులకు మండల అధికారికి, జిల్లా గ్రామపంచాయతీ అధికారికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికి విన్నవించుకున్నప్పటికీ ఎటువంటి స్పందన లేదని గత్యంతరం లేక కార్మికులు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టాక,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి దిగివచ్చి మా సమస్య పట్ల రాష్ట్ర కమిషనర్ కి తెలియజేస్తామని చెప్పడం జరిగిందన్నారు . పాత జీతాలు ఇవ్వాలని 51వ జీవో అమలు చేయకుండా గతంలో మాదిరిగానే కేటగిర్లవారీగా కార్మికులకు జీతాలు చెల్లించాలని వారు కోరారు. ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జీతాలు సరిగా రాక ఉన్న జీతాలు సరిపోక సతమతమవుతున్న ఈ రోజుల్లో గతంలో ఇచ్చిన జీతాలు తగ్గించి ఇవ్వడం మంచిది కాదని కార్మికులు వారి కుటుంబాలు పోషణ చేయలేని స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్రామపంచాయతీల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాత జీతం ఇవ్వాలని హైదరాబాదులోని పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రామారావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వీరన్న అన్నారు.

# ఉప్పల్ స్టేడియంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025

* నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత: సీపీ సుధీర్ బాబు
* రాజీవ్ గాంధీ స్టేడియంలో ఈ నెల 14, 15 తేదీల్లో రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు





ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్: పదకొండవ సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 2025 క్రికెట్ పోటీలలో భాగంగా ఈ నెల 14 ,15 తేదీల్లో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సీసీఎల్ నిర్వాహకులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అధికారులు, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ పోలీసు వంటి వివిధ పోలీసు విభాగాలు నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్బి డీసీపీ జి. నరసింహా రెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాం, మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డిసిపి సిఎస్డబ్ల్యు ఏసిపి శ్రీనివాసరావు, మల్కాజ్గిరి ఏసిపి చక్ర చక్రపాణి, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి మరియు బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

: కేటీఆర్



హైదరాబాద్: కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. కులగణన సర్వే తప్పుల తడకని ప్రభుత్వం ఒప్పుకోవడాన్ని స్వాగతి స్తున్నట్టు చెప్పారు. అసంపూర్తి లెక్క లతో అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలని, మనో వేదనకు గురిచేసినందుకు బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండోసారి అయినా సర్వే సమగ్రంగా చేయాలని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర పరిధిలోకి నెడితే అంగీకరించే ప్రసక్తే లేదని కేటీఆర్ అన్నారు.

## తెలంగాణ సచివాలయ

# భవనం పెచ్చులు పడి కారు ధ్వంసం



హైదరాబాద్: తెలంగాణ సచివాలయ భవనం పెచ్చులూడిపడిన ఘటనలో కారు ధ్వంసమైంది. బుధవారం రాత్రి భవనం ఆరో అంతస్తు నుంచి పెచ్చులు ఊడి.. పార్కింగ్‌లో ఉన్న రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సచివాలయం ఆరో అంతస్తులోనే సీఎం, సీఎస్ కార్యాలయాలు ఉన్నాయి. నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం పెచ్చులూడి పడటం చర్చనీయాశంగా మారింది.

# శైవక్షేత్రాల్లో ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలి

* పండుగ కోసం అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్న మంత్రి
* భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచన
* ఆలయాల వద్ద మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాసం ఉండే భక్తులకు అన్ని శైవక్షేత్రాల్లో ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అన్ని శైవక్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసు కోవాలని సూచించారు. మహా శివరాత్రి ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, మేళ్లచెరువు, పానగల్లు, పాల కుర్తి, వేయిస్థంభాల గుడి, కాశీబుగ్గ శివాలయం, భద్రకాళి తదితర ఆలయాల్లో అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయాల వద్ద ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా గస్తీని ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ఆలయాలను సమన్వయం చేసుకోవడానికి హైదరాబాద్‌లో ఎండోమెంట్ కమిషనరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి, ఇతర నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, అందుకు జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.

**కిస్ డే ప్రాముఖ్యత**

కిస్ డే యొక్క మూలాలు అస్పష్టంగా ఉన్నాయని చెబుతుంటారు. కానీ ఇది 20వ శతాబ్దం చివరలో వాలెంటైన్స్ డే వేడుకలకు పెరుగుతున్న ప్రజాదరణలో భాగంగా ఉద్భవించిందని అంటారు. కాలనుక్రమేణా ఇది అత్యంత తొందరగా ప్రజాదరణ పొందింది. ముఖ్యంగా యువ జంటలలో, వారి ప్రేమ మరియు ఆప్యాయతను మరింత సన్నిహితంగా వ్యక్తీకరించే మార్గంగా దీని చెబుతుంటారు.

**ముద్దు చాలా విషయాలను చెప్పగలదు**

కిస్ డే అంతా ముద్దు అనే సాధారణ చర్య గురించి మాత్రమే. ప్రేమకు ఎల్లప్పడూ గొప్ప ప్రకటనలు అవసరంలేదని ఇది గుర్తుచేస్తుంది. కొన్నిసార్లు, సున్నితమైన స్పర్శ లేదా ఉద్వేగభరితమైన ముద్దు చాలా విషయాలను చెప్పగలగుతుంది. ఎన్నో నచ్చిన విషయాలను తెలియపరుస్తుంది.

**వర్చువల్ ముద్దులు**

వ్యక్తిగత ప్రాధాన్యతలు మరియు సౌకర్య స్థాయిలను బట్టి కిస్ డే జరుపుకోవడానికి లెక్కలేనన్ని మార్గాలు ఉన్నాయి. కొందరు నక్షత్రాల కింద ఉద్వేగభరితమైన ముద్దుతో తమ భాగస్వామిని ఆశ్చర్యపరచడానికి ఎంచుకుంటారు. ఇంకొందరు ప్రేమ, ప్రశంసలతో కూడిన హృదయపూర్వక మాటలతో బుగ్గపై తీపి ముద్దును ఎంచుకుంటారు. అదేవిధంగా దూరం కారణంగా విడిపోయిన వారికి, వీడియో కాల్స్ లేదా హృదయపూర్వక సందేశాల ద్వారా వర్చువల్ ముద్దులు భౌతిక సరిహద్దులను అధిగమించే ప్రేమను గుర్తుచేస్తాయి. చివరగా, కిస్ డే యొక్క సారాంశం గొప్ప హావభావాలలో కాదు, కానీ ఆప్యాయత యొక్క హృదయపూర్వక వ్యక్తీకరణలో ఉ

**ముద్దుల వల్ల ఉపయోగాలు**

ముద్దుల వల్ల ఆరోగ్య ప్రయోజనాలను కలిగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముద్దు ఒత్తిడిని తగ్గించి ప్రశాంతత కలుగుతుందని చెబుతున్నారు. మీ ఆలోచన తీరు మెరుగుగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. అదేవిధంగా మీరు చేసే పనిలో కూడా వేగం పెరుగుతుందని వివరిస్తున్నారు. ఇలా ముద్దు ఎన్నో రకాలుగా ప్రయోజనం చేకూరుస్తుందని తెలుపుతున్నారు.





# ఇవాళే కిస్ డే

నేడు కిస్ డే. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న కిస్ డేగా జరుపుకుంటారు. ప్రపంచం వ్యాప్తంగా కిస్ డేను జరుపుకుంటారు. పలు ప్రాంతాల్లో కిస్ డే సెలబ్రేషన్స్ ను పండుగ మాదిరిగా నిర్వహిస్తారు. కిస్ డేను వాలెంటైన్స్ వీక్‌లో ఏడవ రోజుగా పరిగణిస్తారు. ప్రేమ గాలిలో ఉంది, మరియు వాలెంటైన్స్ వీక్ ముగుస్తున్న కొద్దీ, ప్రేమికుల కోసం సంవత్సరంలో అత్యంత ఎదురుచూసే రోజులలో ఒకటైన కిస్ డేకి మేము దగ్గరవుతున్నాము





# జీబీఎస్ అంటే ఏమిటి...?

గిలియన్‌బారే సిండ్రోమ్ జీబీఎస్ జబ్బు మహారాష్ట్రలో విజృంభిస్తోంది. రోజురోజుకు ఈ కేసులు ఎక్కువ సంఖ్యలో నమోదవుతున్నాయి. తాజాగా ముంబైలో దీని కారణంగా ఆసుపత్రిలో వార్డుబాయ్ గా పనిచేస్తున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ క్రమంలో ప్రజలు దీని గురించి తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. జీబీఎస్ అంటే ఏమిటి..? ఇది ఎలా సోకుతుంది.. దీని లక్షణాలు ఏమిటి... ఇలా పలు వివరాలను తెలుసుకుంటున్నారు. అయితే, ఇందుకు పలువురు వైద్య నిపుణులు చెప్పినదాని ప్రకారం.. గత కొద్ది రోజుల నుంచి ఈ జబ్బు ఇటీవల మహారాష్ట్రలోని పుణెతోపాటు ఇతర ప్రాంతాల్లో విజృంభిస్తోంది. ఇందుకు సంబంధఇంచిన కేసులు భారీగా నమోదవుతున్నాయి. అయితే, ఇది సాధారణంగా లక్ష మందిలో ఒకరో ఇద్దరికో వచ్చేది. కానీ, ఇప్పుడు ఉన్నట్టుండి పెద్ద ఎత్తున విజృంభిస్తోంది. దీంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన కలుగుతోంది. చాలామంది దీని బారినపడగా.. కొందరికి వెంటిలేటర్ సాయంతో అత్యవసర చికిత్స చేయాల్సిన పరిస్థితీ కూడా తలెత్తుతోంది. మామూలుగా పెద్దవారికే పరిమితమయ్యే ఈ జబ్బు ప్రస్తుతం పిల్లలు, శిశువులపై కూడా ఇది దాడి చేస్తుంది. అంతేకాకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరిస్తుండడంతో జనాలు కలవరానికి గురవుతున్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని కట్టడి చేసేందుకు అవసరమైన చర్యలు తీకుంటున్నారు. దీని బారిన పడకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు పలు సూచనలు చేస్తున్నారు.



## జీబీఎస్ ఎలా సోకుతుంది?

గులియన్‌బారీ సిండ్రోమ్ కొత్త జబ్బేమీ కాదు. దీనిని ఒకరకమైన పక్షవాతమని చెబుతుంటారు. సాధారణంగా ఏవైనా బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు తలెత్తినప్పుడు రోగనిరోధక వ్యవస్థ ఉత్తేజితమై వాటిని ఎదుర్కొనేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. ఇవి హాని కారకాల పని పట్టి, ఇన్‌ఫెక్షన్లను నయం చేస్తుంటాయి. అయితే ఈ యాంటీ బాడీలు పొరపాటున కొందరిలో వారి కణజాలాన్నే శత్రువుగా భావించి దాడికి దిగుతుంటాయి. దీంతో వారిలో సొరియాసిస్, ల్యూపస్ వంటి స్వీయరోగనిరోధక (ఆటోఇమ్యూన్) జబ్బులు తలెత్తుతాయి. గులియన్ బారీ సిండ్రోమ్ కూడా ఇటువంటి సమస్యే. వెన్నుపాము నుంచి కాళ్లు, చేతుల వంటి భాగాలకు వెళ్లే నాడుల మీది పొరను ఈ యాంటీబాడీలు దెబ్బతీయటం (మాలిక్యులర్ మిమిక్రీ మెకానిజం) సమస్యకు జీబీఎస్ జబ్బు దారితీస్తుంది. జీబీఎస్ నేరుగా ఒకరి నుంచి మరొకరికి సోకదు. అయినప్పటికీ కలుషిత నీరు, ఆహారం ద్వారా వ్యాపిస్తుంది.

## జీబీఎస్ లక్షణాలు..

గులియన్‌బారీ సిండ్రోమ్ పలు లక్షణాలను కలిగి ఉంటుంది. వేళ్లు, మడమలు, మణికట్టు వద్ద పొడుస్తున్నట్టుగా అనిపించటం. కాళ్ల నొప్పులు రావడం, దీంతో సరిగ్గా నడవలేకపోవడం, నోరు వంకర్లు పోవడం, మాట్లాడరాకపోవడం, నమలటంలో ఇబ్బంది కలగడం, కళ్లను అటుఇటుగా తిప్పలేకపోవడం, చూస్తున్నప్పుడు ఒకిటికి రెండు దృశ్యాలు కనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, విపరీతంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## ఆరో రోజూ అదే దారి..

### ట్రంప్ సుంకాల దెబ్బతో విదేశీ ఇన్వెస్టర్లు ఔట్..

### దెబ్బతిన్న సెంటిమెంట్..

### నష్టాలతో ఈక్విటీ మార్కెట్‌లు..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం వరుసగా ఆరో సెషన్‌లో నష్టాలతో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధం.. అమెరికా డాలర్ ప్లస్ యూఎస్ బాండ్లు బలోపేతం కావడంతో దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు వాటాలు ఉపసంహరిస్తుండటంతో దేశీయ మదుపర్లలో సెంటిమెంట్ బలహీన పడింది.

ఫలితంగా బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 905.21 పాయింట్ల పతనంతో 76 వేల పాయింట్ల దిగువన 75,388.39 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి ఫైనాన్సియల్ స్టాక్స్ రికవరీతో 122.52 పాయింట్ల నష్టంతో 76,171.08 పాయింట్లతో సరి పెట్టుకున్నది.

మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 26.55 పాయింట్లు (0.12 శాతం) కోల్పోయి 23,045.25 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 273.45 పాయింట్లు (1.18 శాతం) నష్టంతో 22,798.35 పాయింట్లకు చేరుకుని కీలక 23,000 మార్క్ దిగువకు చేరుకుంది. ఈ నెల నాలుగో తేదీ నుంచి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 2,412.73 పాయింట్లు (3.07 శాతం), ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 694 పాయింట్లు (2.92 శాతం) నష్టపోయాయి. బీఎస్ఈ-30 సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీసీ, పవర్‌గ్రిడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టైటాన్, ఇన్ఫోసిస్ భారీగా నష్టపోయాయి. మరోవైపు బజాజ్ ఫిన్ సర్వ్, టాటా స్టీల్, లార్సెన్ అండ్ టర్బో, అల్ట్రా టెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్ తదితర షేర్లు లాభ పడ్డాయి. మంగళవారం నాటికి దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 4,486.41 కోట్ల విలువైన వాటాలను ఉపసంహరించారు.

జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ స్పందిస్తూ 'దేశీయ మార్కెట్‌లో ఇంట్రాడే భారీ నష్టాల నుంచి ట్రేడింగ్ ముగింపుకల్లా స్వల్ప రికవరీ నమోదైంది. బ్రాడర్ మార్కెట్ పుంజుకున్నాఇన్వెస్టర్ల సెంటిమెంట్ ఓవరాల్‌గా బలహీనంగా ఉంది. మూడో త్రైమాసికం ఆర్థిక ఫలితాలు అంతంత మాత్రంగానే ఉంటాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు సంఘటితమయ్యే దిశగా ప్రయాణిస్తాయని భావిస్తున్నారు' అని చెప్పారు. అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలు భవిష్యత్ మార్కెట్ల గమనాన్ని నిర్దేశిస్తాయన్నారు. ఏషియన్ మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు పాజిటివ్‌గా ముగుస్తాయి. యూరోపియన్ యూనియన్ మార్కెట్‌లు లాభాలతో ముగుస్తాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు అత్యధికంగా లాభాలతో స్థిర పడ్డాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌పై 0.78 శాతం పతనమై 76.40 డాలర్లకు చేరుకుంది.

## మారుతీ సుజుకి ఎర్టీగా ధర పిరం..




**న్యూఢిల్లీ:** దేశంలోని అత్యంత సక్సెస్‌ఫుల్ ఎంపీవీ కార్లలో మారుతి సుజుకి ఎర్టిగా ఒకటి. ఈ కారు ధర ఈ నెల నుంచి రూ.15 వేలు పెరిగింది. మారుతి సుజుకి ఎర్టిగా ఎల్ఎక్స్ఐ, వీఎక్స్ఐ, జడ్ఎక్స్ఐ, జడ్ఎక్స్ఐ ప్లస్ వేరియంట్ల ధరలు పెరిగాయి.

ఎర్టిగా కార్ల ధరల పెరుగుదలకు మారుతి సుజుకి ఎటువంటి కారణం చెప్పలేదు. త్రీ-రో మారుతి సుజుకి ఎర్టిగా కారు ధర రూ.10 వేలు పెరిగింది. ఎంట్రీ లెవల్ ఎల్ఎక్స్ఐ (ఓ) వేరియంట్ రూ.15 వేలు వృద్ధి చెందింది. దీంతో మారుతి సుజుకి ఎర్టిగా కారు ధర రూ.8.84 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. మిగతా అన్ని వేరియంట్లు రూ.10 వేలు పెరుగుతాయి. మారుతి సుజుకి ఎర్టిగా రెండు పవర్ ట్రైన్ ఆప్షన్లు - 1.5-లీటర్ల నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్, సీఎన్జీ వేరియంట్లలో లభిస్తుంది. పెట్రోల్ వర్షన్ ఇంజిన్ గరిష్టంగా 6,000 ఆర్పీఎం వద్ద 101.6 బీహెచ్‌పీ విద్యుత్, 4,400 ఆర్పీఎం వద్ద 136.8 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారు 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా 6-స్పీడ్ ఆటోమేటిక్ టార్క్ కన్వర్టర్ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ ఇంజిన్ గరిష్టంగా 5,500 ఆర్పీఎం వద్ద 86.6 బీహెచ్‌పీ, 4,200 ఆర్పీఎం వద్ద 121.5 టార్క్ వెలువరిస్తుంది. సీఎన్జీ వర్షన్ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లో లభిస్తుంది.

## తగ్గిన ఆహార ధరలు.. జనవరిలో 4.31 శాతానికి దిగొచ్చిన రిటైల్ ద్రవ్యోల్బణం..!



**న్యూఢిల్లీ:** భారత్ రిటైల్ ద్రవ్యోల్బణం ఐదు నెలల కనిష్టానికి పడిపోయింది. ఆహార వస్తువుల ధరలు తగ్గిపోవడంతో 2024 డిసెంబర్ నెలతో పోలిస్తే 2025 జనవరి రిటైల్ ద్రవ్యోల్బణం 4.31 శాతానికి పరిమితమైంది. గతేడాది డిసెంబర్ నెలలో 5.22 శాతంగా నమోదైంది. గ్రామీణ ద్రవ్యోల్బణం 5.76 (డిసెంబర్) నుంచి 4.64 శాతానికి, పట్టణ ద్రవ్యోల్బణం 4.58 శాతం (డిసెంబర్) నుంచి 3.87 శాతానికి పతనమైంది.

రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం మరోమారు ఆర్బీఐ తన రెపోరేట్ తగ్గింపునకు మార్గం సుగమం చేసింది. దాదాపు ఐదేండ్ల తర్వాత ఇటీవల జరిగిన ద్రవ్య పరపతి సమీక్షలో ఆర్బీఐ తన రెపోరేట్ 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం కూడా వినియోగాన్ని పెంపొందించేందుకు ఆదాయం పన్ను శ్లాబ్‌ల్లో కోతలు విధిస్తూ ఈ నెల ఒకటో తేదీన బడ్జెట్‌లో ప్రకటించింది.

అంతకు ముందు అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరుకుని 14 నెలల గరిష్ట స్థాయిని తాకిన సంగతి తెలిసిందే. 10.9 శాతంతో ఆహార ద్రవ్యోల్బణం 15 నెలల గరిష్టానికి దూసుకెళ్లింది. డిసెంబర్ ఆహార ద్రవ్యోల్బణం 8.39 శాతం నుంచి 6.02 శాతానికి పతనమైంది. గతేడాది ఆగస్టు తర్వాత ఇదే అత్యంత కనిష్టం. కూరగాయల ధరలు డిసెంబర్‌లో 26.6 శాతం ఉంటే, గత నెలలో 11.35 శాతానికి దిగి వచ్చాయి. తృణ ధాన్యాల ధరలు 6.50 నుంచి 6.24 శాతానికి, పప్పు దినుసుల ధరలు 3.80 శాతం నుంచి 2.59 శాతానికి పతనం అయ్యాయి.

# ఇంగ్లాండ్‌పై భారత్ సూపర్ విక్టరీ

## ఇంగ్లాండ్‌ను వైట్‌వాష్ చేసిన భారత జట్టు

- 142 పరుగుల తేడాతో విజయం
- 3-0 తేడాతో సిరీస్ కైవసం
- భారీ స్కోర్ నమోదు చేసిన భారత్
- శతకంతో కదం తొక్కిన శుభ్‌మన్ గిల్
- విరాట్, అయ్యర్ మెరుపు ఇన్నింగ్స్
- వన్డేల్లో కోహ్లీ 73వ అర్ధ సెంచరీ పూర్తి



**అహ్మదాబాద్:** భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇండియా బ్యాటింగ్, బౌలింగ్ లో అదరగొట్టి 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఇంగ్లాండ్ జట్టును వైట్ వాష్ చేస్తూ సిరీస్‌ను 3-0 తేడాతో భారత జట్టు గెలుచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్ కు దిగింది. భారత్ అద్భుతమైన బ్యాటింగ్ తో 50 ఓవర్లలో ఇంగ్లాండ్ ముందు 357 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. భారీ టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. 357 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ను భారత బౌలర్లు చెడుగుడు ఆడుకున్నారు. ఆరంభం నుంచే ఇంగ్లాండ్ పై పట్టు సాధించి పరుగులు చేయకుండా అడ్డుకున్నారు. ఇంగ్లాండ్ కు మంచి ఆరంభం లభించింది. 11 ఓవర్లలో 2 వికెట్లకు 89 పరుగులు చేసింది. బెన్ డకెట్ దూకుడుగా ఆటను ప్రారంభించాడు కానీ, పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. అతను 22 బంతుల్లో 34 పరుగులు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్‌లో డకెట్ వరుసగా 4 ఫోర్లు కొట్టాడు. డకెట్ తన ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు కొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన బంతికి కెప్టెన్ రోహిత్ శర్మ అతన్ని క్యాచ్‌గా తీసుకున్నాడు. డకెట్ తర్వాత, ఫిలిప్ సాల్ట్ 21 బంతుల్లో 23 పరుగులు చేసి ఔటయ్యాడు. సాల్ట్ 4 ఫోర్లు కొట్టి అర్ష్‌దీప్ బౌలింగ్‌లో అక్షర్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కుల్దీప్ యాదవ్ భారత్ కు మూడో వికెట్ అందించాడు. అతను టామ్ బాంటన్, జో రూట్ భాగస్వామ్యాన్ని కట్ చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుల్దీప్ బాంటన్ ను కేఎల్ రాహుల్ క్యాచ్ తో అందుకున్నాడు. బాంటన్ 41 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఆ తర్వాత లెజెండరీ బ్యాట్స్‌మన్ జో రూట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. రూట్ 29 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. 22 ఓవర్లలో 4 వికెట్లకు 139 పరుగులు చేసిన ఇంగ్లాండ్ ఆ తర్వాత కూడా భారత బౌలింగ్ ముందు నిలవలేకపోయింది. ఆ తర్వాత హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ లు రాణించడంతో ఇంగ్లాండ్ కష్టాలు మరింత పెరిగాయి. ఇంగ్లాండ్ స్కోరు 31 ఓవర్లలో 8 వికెట్లకు 179 పరుగులు చేసింది. మొత్తంగా బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా తలా 2 వికెట్లు తీసుకోవడంతో ఇంగ్లాండ్ జట్టు 214 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లాండ్ పై ఇండియా 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తో పాటు సిరీస్ మొత్తంగా పరుగుల వరద పారించిన భారత వైస్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. అనతకుముందు మూడో వన్డేలో ఇంగ్లాండ్ కు 357 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఇంగ్లాండ్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 112 పరుగులు) సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ 52, శ్రేయాస్ అయ్యర్ 78, కేఎల్ రాహుల్ 40 పరుగులు చేసి జట్టు స్కోరును 350 దాటించారు. విరాట్ ఎట్టకేలకు తన హాఫ్ సెంచరీతో విమర్శలకు సమాధానం ఇచ్చాడు. వన్డేల్లో అతడికి ఇది 73వ అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ తర్వాత తాజా మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతమైన టచ్‌లో కనిపించాడు. రెండో వికెట్‌కు గిల్‌తో కలిసి కీలకమైన 116 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 1 సిక్సు ఉంది. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు విరాట్ వైట్?బాల్ ఫార్మాట్లో కమ్‌బ్యాక్ ఇవ్వడం భారత్‌కు శుభసూచికం. గత మ్యాచ్‌లో కెప్టెన్ సెంచరీతో అలరించగా, తాజాగా విరాట్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ సిరీస్‌తో సీనియర్లిద్దరూ టచ్?లోకి రావడంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో తమ ఆనందం షేర్ చేసుకుంటున్నారు. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా కోహ్లీ ఇన్నింగ్స్‌ను ప్రశంసిస్తూ పోస్ట్ షేర్ చేసింది. 'కింగ్ ఈజ్ బ్యాక్' అనే హ్యాష్ ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఓపెనర్ రోహిత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు హాట్‌స్టార్ వ్యూవర్స్ సంఖ్య 80 లక్షలుగా ఉంది. కోహ్లీ వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 1.9 కోట్లకు చేరుకుందని ఓ ఫ్యాన్ పోస్ట్ చేశాడు. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ కూడా నిలకడగా ఆడుతున్నాడు. నాలుగో స్థానంలో స్థిరంగా రాణిస్తూ జట్టులో చోటు పదిలం చేసుకుంటున్నాడు. ఈ సిరీస్‌లో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేసి తన ప్రతిభ చాటుకుంటున్నాడు.

ఈ సిరీస్‌లో అయ్యర్ రెండో హాఫ్ సెంచరీ కొట్టాడు. మూడో వన్డేల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్‌లతో విరుచుకుపడ్డాడు. 64 బంతుల్లోనే 78 పరుగులు చేశాడు. 122 పరుగుల వద్ద విరాట్ ఔట్ అవ్వగానే అయ్యర్ క్రీజులోకి వచ్చాడు. ఎదుర్కొన్న తొలి బంతి నుంచే ఆధిపత్యం చూపించాడు. ఎడా పెడా బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే 43 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత వేగంగా సెంచరీ దిశగా దూసుకెళ్లాడు. దురదృష్టవశాత్తూ 78 పరగులు వద్ద ఆదిల్? రషీద్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అయ్యర్, గిల్ 93 బంతుల్లో మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. కాగా, తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్, రెండో మ్యాచ్‌లో 44 రన్స్‌తో రాణించాడు. 2023 వన్డే వరల్డ్?కప్ నుంచి నాలుగో స్థానంలో 53.40 యావరేజ్‌తో పరుగులు చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగో స్థానంలో అయ్యర్ 18 ఇన్నింగ్స్‌లలో 114.59 స్ట్రైక్ రేట్‌తో 801 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## సంజు సామ్సన్ వేలికి శస్త్రచికిత్స

### ఐపీఎల్ 2025లో ఆడడంపై అనుమానం!






**న్యూఢిల్లీ:** భారత వికెట్ కీపర్-బ్యాటర్ సంజు సామ్సన్ తన వేలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఐపీఎల్ 2025లో అతను పాల్గొనగలడా అన్నదానిపై పెద్ద చర్చ జరుగుతోంది. ఈ నెల ప్రారంభంలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదవ టీ20లో, పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి అతని కుడి చూపుడు వేలిని బలంగా తాకడంతో గాయపడ్డాడు. ఆ గాయంతో ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత అతని స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టాడు. శస్త్రచికిత్స అనంతరం సామ్సన్ పూర్తిగా కోలుకోవడానికి దాదాపు ఒక నెల సమయం పడుతుంది. అయితే, మార్చి 21-23 వారాంతంలో ప్రారంభమయ్యే ఐపీఎల్ 2025కు అతను ఫిట్‌గా ఉండే అవకాశం ఉంది. ఈ గాయంతో అతను కేరళ తరపున రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌కు దూరమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సంజు సామ్సన్ ఘోరంగా విఫలమయ్యాడు. మొత్తం ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 51 పరుగులే చేయగలిగాడు. దీంతో, భారత మాజీ క్రికెటర్లు రవిచంద్రన్ అశ్విన్, క్రిస్ శ్రీకాంత్ అతనిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అశ్విన్ మాట్లాడుతూ, "ఒక బ్యాట్స్‌మన్‌గా ఇలాగే అవుట్ అవుతూ ఉంటే, అతని మనస్సు మాయలు చేస్తుంది. బౌలర్ ఒకే విధంగా బౌలింగ్ చేస్తూ ఉంటే, నేను ఇలా అవుట్ అవుతున్నాను, నా బ్యాటింగ్‌లో ఏదైనా లోపముందా? అనే ప్రశ్నలు మనస్సులో కలుగుతాయి" అని తెలిపారు. శ్రీకాంత్ కూడా సంజు బ్యాటింగ్‌పై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, "ఒకే విధంగా ఐదుసార్లు అవుట్ అవ్వడం అర్థరహితం. అతను తన అహాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడా? లేదా తన ఆటతీరును మార్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నాడా? అనే విషయంలో స్పష్టత లేదు" అని అన్నారు. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ప్రకారం, మార్చి 23న ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025లో సంజు సామ్సన్ పాల్గొనడం ఖాయమనే నమ్మకముంది. ముంబైలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఐపీఎల్ తేదీలను ప్రకటించిన ఆయన, " మార్చి 23 నుంచి ప్రారంభం కానుంది" అని స్పష్టం చేశారు. అయితే, దీనిపై బీసీసీఐ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. సంజు సామ్సన్ గాయం

## న్యూజిలాండ్‌కు భారీ ఎదురుదెబ్బ

### గాయం కారణంగా రచిన్ రవీంద్ర దూరం?

### ఛాంపియన్స్ ట్రోఫీకి లాకీ ఫెర్గూసన్ దూరం



**న్యూజిలాండ్:** 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం దగ్గర పడుతుండగా, ఒకరి తర్వాత ఒకరు స్టార్ ఆటగాళ్లు గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి వైదొలుగుతున్నారు. గాయాల కారణంగా ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాళ్ళు ఐసీసీ టోర్నమెంట్‌లో ఆడడం లేదు. అదే సమయంలో, న్యూజిలాండ్ కూడా పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఇప్పుడు ఫెర్గూసన్ స్థానంలో కివీ జట్టులో ఎవరికి అవకాశం లభిస్తుందో చూడాలి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కివీస్ జట్టు ఎంపిక చేసిన 15 మంది సభ్యుల జట్టులో లాకీ ఫెర్గూసన్ ఉన్నాడు. అయితే, అతను తొడ కండరాల గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. దుబాయ్‌లో జరిగిన 2025 లీగ్ సందర్భంగా లాకీ గాయపడ్డాడు. అతను షార్జా వారియర్స్ తరపున ఎలిమినేటర్ మ్యాచ్‌లో కూడా పాల్గొనలేదు. అయితే పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో అతను ఆడలేకపోయాడు. ఈ సిరీస్ కోసం అతను కివీస్ జట్టులో కూడా చేరాడు. లాకీ ఫెర్గూసన్ న్యూజిలాండ్ ఉత్తమ ఆటగాళ్ళలో లెక్కించబడ్డాడు. లాకీ వన్డే కెరీర్ అద్భుతంగా ఉంది. అతను 2016 లో న్యూజిలాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు, ఫెర్గస్ 65 వన్డే మ్యాచ్‌లు ఆడి 64 ఇన్నింగ్స్‌లలో 99 వికెట్లు పడగొట్టాడు. అతను ఒక ఇన్నింగ్స్‌లో ఒకసారి ఐదు వికెట్లు, రెండుసార్లు నాలుగు వికెట్లు పడగొట్టాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో లాకీ ఎకానమీ 5.68గా ఉంది. న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగు మ్యాచ్‌ల ముక్కోణపు వన్డే సిరీస్ పాకిస్తాన్‌లో జరుగుతోంది. అంతకుముందు (ఫిబ్రవరి 8న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో), న్యూజిలాండ్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పెద్ద ప్రమాదానికి గురయ్యాడు. బంతిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తుండగా అతని ముఖంపై దెబ్బ తగిలింది. మైదానంలోనే అతని ముఖం నుంచి రక్తం కారడం ప్రారంభమైంది. అతను మైదానం నుంచి వెళ్లిపోయాడు. అతని నుదిటిపై కుట్లు పడ్డాయి. ఆ తర్వాత అతను తదుపరి మ్యాచ్ కూడా ఆడలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో రచిన్ ఆడటంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది.

## మహాకుంభ్‌లో పుణ్య స్నానం చేసిన

# క్రికెటర్ అనిల్ కుంబ్లే దంపతులు



**ప్రయాగ్‌రాజ్:** మాఘ పౌర్ణమి. దీంతో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌లో భక్తులు కోట్ల సంఖ్యలో అమృత స్నానాలు ఆచరిస్తున్నారు. ఇవాళ ఉదయం భారత మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే కూడా పుణ్య స్నానం చేశారు. ఆయన తన సతీమణితో కలిసి త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. అమృత స్నానంకు చెందిన ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు కుంబ్లే.

త్రివేణి సంగమం బుధవారం కిక్కిరిసిపోయింది. తాజా సమాచారం ప్రకారం ఉదయం 10 గంటల వరకే కోటిన్నర మంది పుణ్య స్నానం చేశారు. ఇక నదీ స్నానం కోసం వస్తున్న భక్తుల సంఖ్య అధికంగా ఉన్నది. దాదాపు 10 కిలోమీటర్ల దూరం వరకు భక్తుల రద్దీ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులపై ఇవాళ ఉదయం అధికారులు 25 క్వింటాళ్ల పువ్వులు కురిపించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్.. ప్రయాగ్‌రాజ్‌లోని వార్‌రూం నుంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

సుమారు మూడు కోట్ల మంది బుధవారం మహాకుంభ్‌లో స్నానాలు చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. జనం రద్దీ పెరగడంతో ట్రాఫిక్ ప్లాన్‌ను మార్చేశారు. నగరంలోకి వాహనాల ఎంట్రీని నిషేధించారు. మేళా ప్రదేశానికి ఎటువంటి వాహనాన్ని అనుమతించడంలేదు. వాహనాల పార్కింగ్ స్థలం నుంచి ఘాట్ల వరకు జనం నడిచి వెళ్తున్నారు.

సంగం వద్ద పారామిలిటరీ దళాలు పహారా కాస్తున్నాయి. స్నానాలు ముగించుకున్నవారిని అక్కడ నుంచి వెంటనే పంపిస్తున్నారు. రద్దీని కంట్రోల్ చేసేందుకు భారీ సంఖ్యలో ప్రభుత్వ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. 15 జిల్లాల డీఎంలు, 20 మంది ఐఏఎస్‌లు, 85 మంది పీసీఎస్ ఆఫీసర్లు రంగంలోకి దిగారు.

# హాట్‌టాపిక్‌గా మారిన మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యలు

**'బ్రహ్మా ఆనందం' ప్రీరిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మెగాస్టార్**

**ఇంట్లో 'లేడీస్ హాస్టల్ వార్డెన్' ఫీలవుతానన్న వ్యాఖ్యానించిన చిరంజీవి**

**సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారిన చిరంజీవి వ్యాఖ్యాలు**



టాకీస్: మా ఇంట్లో ఆడపిల్లలందరినీ చూస్తుంటే.. మా ఇల్లు లేడీస్ హాస్టల్‌లా.. నేను వాళ్లకు వార్డెన్‌లా అనిపిస్తాను. అందుకే రామ్‌చరణ్ మళ్లీ ఆడపిల్లను కంటాడేమో అని భయమేసి.. ఒక మగ పిల్లాడిని కనరా.. మన లెగసీని కంటిన్యూ చేస్తాడు అన్నాను' అన్నారు అగ్ర నటుడు చిరంజీవి నవ్వుతూ. మంగళవారం జరిగిన 'బ్రహ్మా ఆనందం' ప్రీరిలీజ్ వేడుకలో చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అంతేకాదు, చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలపై కొంతమంది మహిళలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆయన లాంటి గొప్ప వ్యక్తి పబ్లిక్ ఫంక్షన్స్‌లో ఇలా మాట్లాడటం సరికాదని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మంగళవారం సాయంత్రం జరిగిన 'బ్రహ్మా ఆనందం' ప్రీరిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి, యాంకర్ సుమ అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. అయితే మెగాస్టార్ ఈ మాటలు కేవలం ఇంట్లో తన మనవరాళ్లతో తన పరిస్థితి గురించి చమత్కారంగా అన్నారే తప్ప ఆయన మహిళలను ఎంతో గౌరవిస్తారని, అది ఆయన అభిప్రాయం కాదని చాలామంది అంటున్నారు.

## ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక

**అల్లు అర్జున్‌తో నా ఎనర్జీ సరిపోతుందని వ్యాఖ్య**

**టాకీస్:** ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. అలాంటి కథల్లోనే నటించాలనుకుంటా. నేను తెరపై కనిపించినంతసేపు ప్రేక్షకుల దృష్టి నాపై ఉండేలా చేయగలను. అదే సమయంలో ఆ సన్నివేశంలో ఎవరు నటిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్‌లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా అనిపించిందని తెలిపింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో-స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం





ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్-మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్-శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.

# దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు

**ఇలా వస్తాయని ఊహించలేదంటున్న ఊర్వశి రౌతేలా**




టాకీస్: 'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు. ఏదేమైనా సోషల్‌మీడియా వేదికగా కొంతమంది కావాలని చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని అన్నారు. వివరణాత్మక విమర్శలను తాను స్వాగతిస్తానని చెప్పారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది విడుదలైంది. ప్రజ్ఞా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ దేవోల్ కీలక పాత్రల్లో నటించారు. ఊర్వశీ రౌతేలా అతిథి పాత్ర పోషించారు. తమన్ స్వరాలు అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇది నిర్మితమైంది. సుమారు రూ.100 కోట్లకు పైగా ఇది వసూలు చేసినట్లు అంచనా.

# రామ్‌గోపాల్ వర్మ శారీ టీజర్ విడుదల

**టాకీస్:** టాలీవుడ్ విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ లేటెస్ట్ మూవీ 'శారీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీని పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.కాగా ఈ చిత్రం పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో భాగంగా తాజాగా ఈ రోజు 'శారీ' సినిమాకు సంబంధించిన ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ ఉహించని విధంగా చాలా థ్రిల్లింగ్ గా ఉంది. అమ్మాయిలు




ఎదుర్కొంటున్న సమస్యలు గురించి బాగా చూపించారు.కొంత భయంగా కూడా ఉంది. ఇక దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ 'సోషల్ మీడియాలో ఎవరెవరు ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయం పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో, ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలా చాలా విన్నాం! చూసాం! ఇలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ' మూవీ' చెప్పారు. ఇక నిర్మాత రవిశంకర్ వర్మ మాట్లాడుతూ 'మా 'శారీ' చిత్రంలోని టీజర్, 'ఐ వాంట్ లవ్' అండ్ 'ఎగిరే గువ్వలాగా?' అనే రెండు లిరికల్ సాంగ్స్ విడుదల చేసాము. వాటికి సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. ఈ రోజు ట్రైలర్ మాంగో మీడియా ద్వార తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో విడుదల చేసాము.సినిమా ఈ నెల 28న అన్ని భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం తప్పక చూడండి' అంటూ తెలిపారు.

# ప్రతిసారి తగ్గను.. నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు: విష్వక్ సేన్

**టాకీస్:** 'లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్ లో కమెడియన్ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. వైసీపీని టార్గెట్ చేసేలా పరోక్షంగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమా హీరో విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి స్పందిస్తూ అలా జరిగినందుకు క్షమాపణ చెప్పారు. అయినా సోషల్ మీడియాలో 'బాయ్ కాట్ లైలా' హ్యాష్ ట్యాగ్ ను ట్రెండ్ చేస్తుండటంతో విష్వక్సేన్ మారోసారి స్పందించారు. 'నేను ప్రతిసారి తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్ లో జరిగిన దానికి క్షమాపణలు చెప్పాను. ఎక్కువగా ఆలోచించవద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెపుతున్నా. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్ సేన్ ట్వీట్ చేశారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.